# భారత సర్వోన్నత న్యాయస్థానం
# తీర్పు తేదీ: 01.12.1951

## (గౌరవ ప్రధాన న్యాయమూర్తి శ్రీ హరిలాల్ కనియా, గౌరవ న్యాయమూర్తులు: శ్రీ పతంజలి శాస్త్రి మరియు శ్రీ చంద్రశేఖర అయ్యర్)

రామ్ నందన్ ప్రసాద్ నారాయణ్ సింగ్

వర్సెస్

మహంత్ కపిల్ దేవ్ రామ్ జీ మరియు ఇంకొకరు

**బీహార్ రుణదాతల (లావాదేవీల నియంత్రణ) చట్టం (VII/ 1939), సెక్షన్.7 – మునుపటి దస్తావేజు క్రింది రుణములో మిగిలిన మొత్తానికి తాజాగా దస్తావేజు వ్రాయడము – తరువాతి దస్తావేజు పై దావా – దావా తేదీ ముందటి వడ్డీ – డిక్రీ చేయదగిన గరిష్ట మొత్తము –మొదటి దస్తావేజు ఆధారంగా గణన చేయవలయునా లేక తదుపరి దాని పైననా – "ఆ దస్తావేజు , లో పేర్కొన్న/ ద్వారా ఋజువు కాబడుతున్న ఋణ మొత్తము" దీని అర్ధము**

ముందటి దస్తావేజు క్రింద ఇవ్వబడిన రుణములో అసలు మరియు వడ్డీ క్రింద మిగిలి ఉన్న మొత్తానికిగాను తదుపరి దస్తావేజు వ్రాసినప్పుడు మరియు ఆ తాజా దస్తావేజు క్రింద రావల్సిన మొత్తమును వడ్డితో సహా వసూలు నిమిత్తము దావా దాఖలు చేసినప్పుడు , **బీహార్ రుణదాతల (లావాదేవీల నియంత్రణ) చట్టం(VII/ 1939) లోని ,** సెక్షన్.7 నిమిత్తము **"ఆ తదుపరి దస్తావేజు లో పేర్కొన్న/ ద్వారా ఋజువుకాబడుతున్న మొత్తము మరియు నవీకరించబడిన ముందటి దస్తావేజు లోపేర్కొన్నది కాదు మరియు తరువాతి దస్తావేజు నాటి నుండి చెల్లించిన ఏదైనా వడ్డీ మొత్తముతో కలిపి, దావా దాఖలు చేయడానికి ముందు కాలమునకు రావలసిన వడ్డీకి సంబంధించి, తరువాతి దస్తావేజులో**

పేర్కొన్న రుణ మొత్తమునకు మించకుండా మాత్రమే , కోర్టు డిక్రీ ఇవ్వగలదు" , ఆ విధముగా డిక్రీ చేయదగిన గరిష్ట మొత్తము అద్య రుణము తీసుకున్న తేదీ నుండి వసూలు కాబడిన వడ్డీ తో కలిపి , అద్య రుణమును మించరాదు.

*సింగేశ్వర్ సింగ్ మరియు ఇతరులు v. నద్ని ప్రసాద్ సింగ్ మరియు ఇతరులు (AIR 1940 Patna. 65), లాల్ సింగ్ v. రాంనారాయణ్ రామ్ మరియు ఇతరులు (AIR 1942 Pat- 138), మధో ప్రసాద్ సింగ్ v. మకూట్ ధరి సింగ్ మరియు ఇతరులు ( 193 IC 661), డియో నందన్ ప్రసాద్ v. రామ్ ప్రసాద్ ( ILR 23 పాట్నా. 618), రామ్ నందన్ ప్రసాద్ నారాయణ్ సింగ్ v. కులపతి శ్రీ మహంత్ గోస్వామి మధ్వానంద్ రామ్‌జీ ([1940] FCR 1), సురేంద్ర ప్రసాద్ నారాయణ్ సింగ్ v. శ్రీ గజధర్ ప్రసాద్ సాహు ట్రస్ట్ ఎస్టేట్ మరియు ఇతరులు ([ 1940] FCR 39) కేసులను సంప్రదించడమైనది.*

*అప్పీలేట్ న్యాయనిర్ణయ అధికార పరిధి*: సివిల్ అప్పీల్ Nos. 98, 99, 100 మరియు 101/1950. సకలవిధ (Miscellaneous) అప్పీళ్లు నెంలు. 108 నుండి 111 /1948 లలో పాట్నాలో ఉన్న హైకోర్టు ఆఫ్ జ్యుడికేచర్ (గౌరవ న్యాయమూర్తులు మనోహర్ లాల్ మరియు ఇమామ్) ఇచ్చిన ఉత్తర్వుల నుండి వచ్చిన అప్పీళ్లు.

అప్పీలుదారుల తలపున శంభు బర్మేశ్వర్ ప్రసాద్, రామానుగ్రహ ప్రసాద్.

ప్రతివాదుల తరపున :హెచ్.జే. ఉమ్రిగర్.

**తేదీ 01.12.1951న గౌరవ న్యాయమూర్తి చంద్రశేఖర అయ్యర్ వెలువరించిన (ఈ) కోర్టు యొక్క తీర్పు:-** పాట్నా హైకోర్టు నాలుగు సకలవిధ ( miscellaneous) అప్పీళ్లలో ఇచ్చిన ఉత్తర్వుల నుండి ఉత్పన్నమైన, ఒకదానితో ఒకటి అనుసంధానించబడి న ఈ నాలుగు అప్పీళ్ళలోని నిర్ణయము **బీహార్ రుణదాతల (లావాదేవీల నియంత్రణ) చట్టం (VII/ 1939) లోని సెక్షన్ 7** యొక్క భాష్యం పై ఆధారపడి ఉన్నది. ఈ అప్పీళ్లకు దారితీసిన వాస్తవా లను ప్రస్తుత అప్పీలుదార్లు పాట్నాలోని సబ్-జడ్జి యొక్క 3వ కోర్టు ముందు దాఖలు చేసిన దరఖాస్తులో క్లుప్తంగా చెప్పియున్నారు, మరియు సంప్రదింపు యొక్క సౌకర్యం కోసము వానిని ఇక్కడ తిరిగి చెప్పవలసిఉన్నది. అది:-

"తేదీ 11.01.1893 న (వ్రాసిన) తనఖా దస్తావేజు క్రింద , దరఖాస్తుదారుని యొక్క తండ్రి డిక్రీ పొందిన వ్యక్తి యొక్క గురువు(పూర్వీకుడి) వద్ద నుండి రూ. 40,000/- లను అప్పుగా తీసుకున్నారు."

తేదీ 04.01.1910 వరకు ఉన్న రూ. 40,370-7-6/-ల వడ్డీ మరియు చక్రవడ్డీకి గాను , రూ. 32,370-7-6 /- ల సొమ్మును చెల్లించడమూ మరియు మిగిలిన రూ. 8,000/- వడ్డీ మరియు రూ. 40,000/-ల అసలుతో కలిపి మొత్తము రూ. 48,000/-కి గాను, పాట్నాలోని సబ్ జడ్జి యొక్క 1వ కోర్టు ముందు తనఖా దావా నంబర్ 14/1910ను దాఖలు చేయడమూ, మరియు ఆ దావా సొమ్ము మరియు ఖర్చులు కలిపిన మొత్తానికి గాను, రూ. 40,000/-లకు ఒకటి మరియు రూ. 9,488/-లకు మరొకటి, రెండు తనఖా దస్తావేజులను తేదీ 11.07.1910న వ్రాయడమూ , మరియు తరువాతి(రెండవ) దస్తావేజును రూ. 15,835/-లు చెల్లించడము ద్వారా పరిష్కారము చేయడమూ జరిగినది.

పైన చెప్పిన, తేదీ 11.07.1910 నాటి రూ. 40,000/- దస్తావేజుకు గాను, దరఖాస్తుదారులు రూ.38,530-13-6 లను చెల్లించడమైనది. పాట్నా సబ్-జడ్జి యొక్క 3వ కోర్టు ముందు తనఖా దావా

నెం. 110/1927 ను తేవడమూ మరియు దానిని తేదీ 09.07.1929 న రూ. 58,012-2-0 లకు డిక్రీ చేయడమూ జరిగినది. ఇందుకుగాను రూ.5 ,000/-ల సొమ్మును చెల్లించడమైనది మరియు మిగిలిన రూ. 53,012-12-0 లకు గాను తేదీ 06.10.1931 , రూ. 42,000/- ఒక తనఖా దస్తావేజు వ్రాయడమూ మరియు ఆదేరోజున రూ. 5,000/- ఒకటి మరియు రూ. 6012-2-0 మరొకటి, రెండు చేవ్రాలు నోటు(hand notes)లను వ్రాయడమూ జరిగినది.

రెండు చేవ్రాలు నోటు( hand notes)ల గురించి సబ్-జడ్జి యొక్క 3వ కోర్టు ముందు దావా నెం.14/1933ను దాఖలు చేయడమూ మరియు దానిని తేదీ 28.02.1935న రూ.15,008-2-0లకు డిక్రీ చేయడమూ జరిగినది.

ఈ డిక్రీ ప్రస్తుతము అమలుకోసము ఉన్నది."

డిక్రీరుణగ్రస్తుల యొక్క ఆస్తులు , తేదీ 06.10.1931నాటి తనఖా దస్తావేజు క్రింద రూ.62,272-13-0ల తనఖాదారణ హక్కుకు లోబడి ఉన్నాయి , అంటూ.... ద్రవ్య డిక్రీ అమలుకు గాను వాని జప్తును మరియు విక్రయాన్ని డిక్రీదారులు కోరగా , సోదరులైన ఇద్దరు డిక్రీ రుణగ్రస్తులు మునుపటి **బిహార్ రుణదాతల చట్టము III/1938**లోని 11 మరియు 16 సెక్షన్ ల క్రిందను మరియు సివిల్ ప్రొసీజర్ కోడ్ లోని 47 సెక్షన్ క్రిందనూ, తమ ఆక్షేపణలను దాఖలు చేసినారు.

ఈ ఇద్దరు సోదరులూ , దరఖాస్తులను (ఒక్కొక్కరూ రెండు చొప్పున ) విడివిడిగా దాఖలు చేసినారు. తనఖా రుణమునకుగాను మొత్తము రూ. 92,394-2-0 లను చెల్లించియున్నందువలన , 11వ సెక్షన్ క్రింద సరిగా గణన చేసినట్లైతే , ఈ ఆస్తులపైన తనఖాదారణ హక్కు కొనసాగింపు ఉండదని , వారు వాదించినారు. తన ముందున్న డిక్రీఅమలు గురించిన సకలవిధ( miscellaneous) కేసులో ,

డిక్రీరుణగ్రస్తుల యొక్క వాదనలను విచారణకు స్వీకరించలేమనియూ మరియు కోరబడుతున్న మొత్తాల యొక్క ప్రామాణికత ఏదియు నిర్ణయించకుండా , తనకాభారాన్ని ప్రకటించడం మాత్రమే చేయగలమనియూ, సబార్డినేట్ జడ్జి నిర్ధేశించడం జరిగినది ; మరియు చట్టములోని 16వ సెక్షన్ చెల్లుబాటు కాదని హైకోర్టు ప్రకటించడంపైన ఈ నిర్ధేశన కొంతవరకు ఆధారపడియున్నది. హైకోర్టు ముందు తెచ్చిన అప్పీళ్లను త్రోసిపుచ్చడమైనది దానిమీదట (పాత చట్టములోని 7 మరియు 11 సెక్షన్ లకు సరిపోలుతున్న) కొత్త చట్టములోని 7 మరియు 13 సెక్షన్ లను వర్తింపచేయాలనియూ , మరియు ధారణ హక్కునకు సంబంధించి 7వ సెక్షన్ క్రింద అవసరమైన విధముగా గణన చేసిన పిమ్మట కోర్టు ఆస్తి విలువను అంచనా వేయవలసి ఉంటుందనియూ, వాదిస్తూ.... డిక్రీ రుణగ్రస్తులు ఫెడరల్ కోర్టు ముందు అప్పీలు దాఖలు చేసుకున్నారు.

**రామనందన్ ప్రసాద్ నారాయణ్ సింగ్ మరియు మరొక రు** ***వర్సెస్*** **కులపతి శ్రీ మహంత్ గోశ్వర్ణి మధ్వానంద్ రామ్‌జీ ((1940) FCR 1)** కేసులో ఫెడరల్ కోర్టు యొక్క నిర్ణయం నివేదించడమైనది. అప్పీలుదారులకు సెక్షన్ 13 ప్రకారం దరఖాస్తు దాఖలు చేసుకోవడానికి స్వేచ్ఛ ఇస్తూ, కేసు హై కోర్టునకు తిరిగి పంపబడింది .

డిక్రీఅమలు కొరకు వేసిన తేదీ 2-7-1942 నాటి తాజా దరఖాస్తు నకు జవాబుగా మునుపటి ఆక్షేపణలనే ఇద్దరు సోదరులు దాఖలు చేసుకున్నారు. సకలవిధ ( miscellaneous) కేసు నెం.45 & 46/1942లు **బీహార్ రుణదాతల (లావాదేవీల నియంత్రణ) చట్టం (VII/ 1939) లోని , సెక్షన్.7 & 13 లకు** సంబంధించినవీ **మరియు** సకలవిధ ( miscellaneous) కేసు నెం.50 మరియు 52/1942 లు **సివిల్ ప్రొసీజర్ కోడ్ లోని 47వ సెక్షన్** క్రింది ఆక్షేపణలకు సంబంధించినవీ అయి ఉన్నవి. రుణమొత్తాన్ని 1931వ సంవత్సరపు తనఖా దస్తావేజులో పేర్కొన్న మొత్తముగానే తీసుకోవాలి

గాని 1893లో ఇచ్చిన మొత్తముగా కాదనియూ మరియు ఇప్పటికీ దస్తావేజు క్రింద రూ.70 ,840/-ల బాకీ ఉన్నదనియూ, సబార్డినేట్ జడ్జి నిర్ధారించడమైనది. వివిధ ఆస్తుల యొక్క నికర ఆదాయమునకు 16 రేట్లను ఆధారముగా చేసుకొని , ఆ ఆస్తుల మార్కెట్ విలువను అతడు( సబార్డినేట్ జడ్జి ) నిర్ధారించడమైనది.

హైకోర్టు ముందు ఉన్న అప్పీళ్లను M.A.108 నుండి 111/1943గా నమోదు చేసి , వానిని గౌరవ న్యాయమూర్తులు మనోహర్ లాల్ మరియు ఇమామ్ గార్లు వినడమైనది. వారు క్రింది కోర్టు యొక్క ఉత్తర్వును కొన్ని విషయములలో మార్పు చేయడమైనది. వారి ప్రకారం కూడా , తేదీ 06.10.1931 నాటి తనఖా దస్తావేజులో పేర్కొన్నదే ఋణ మొత్తమై ఉన్నది , కానీ దస్తావేజు తేదీ తరువాత రూ.11,855-3-0 ల సొమ్ము స్పష్టముగా అసలు నిమిత్తము చెల్లించబడగా , ఆ మొత్తం (అసలు) రూ.28,150 లకు తగ్గడమైనది. వారి ప్రకారం, దానికి సరైన సొమ్ము మాత్రమే వడ్డీగా చట్టములోని 7వ సెక్షన్ అంగీకరిస్తున్నందున, దానిని (పైన చెప్పిన మిగులు అసలు అయిన రూ.28 ,150/-కు) కలిపినప్పుడు మొత్తము చెల్లించవలసిన బాకీ రూ. 56,300/- లు అయినందున , ఈ మొత్తానికి ఆస్తిపై తనఖాను ప్రకటించడమైనది. వారు ఇంకా , ఆస్తి యొక్క విలువను దాని యొక్క నికర ఆదాయానికి పదహారు రెట్లు కాకుండా, ఇరవై రెట్లుగా నిర్ణయించాలని ఆదేశించడమైనది.

అప్పీలుదారుల తరపున రెండు అంశములపై వాదన చేయడమైనది , అవి :- **(ఎ)** 7వ సెక్షన్ యొక్క అన్వయము గురించి డిక్రీ ఋణగ్రస్తుని యొక్క సమర్పణలు తప్పు అని వాదించడానికి, సంభావిత పూర్వ నిర్ధారితం (constrictive res-judicata) వలన, డిక్రీ పొందిన వ్యక్తి నిరోధింపబడుతున్నారు; మరియు **(బి)** 7వ సెక్షన్ ను వర్తింప చేసినట్లైతే, మనము 1893వ సంవత్సరములో ఇవ్వబడిన ఆద్యరుణ మొత్తమైన రూ.40,000/- లను పరిశీలనలోకి తీసుకొనవలయును మరియు 1893వ నుండి

అప్పీలుదారులు మరియు వారి పూర్వీకులు వడ్డీ కొరకు చెల్లించిన అన్ని మొత్త ములను పరిగణనలోకి తీసుకున్న తరువాత , గరిష్ట మొత్తము (రూ.40 ,000) ను మాత్రమే వడ్డీ క్లెయిమ్ గా అనుమతించవలయును.

మొదటి అంశము పూర్తిగా సారము లేకుండా ఉన్నది. **బీహార్ రుణదాతల చట్టము 1938లోని 11వ సెక్షన్** చెల్లనిదనియూ మరియు న్యాయ విరుద్ధమైనదనియూ ప్రకటించబడిందని అందువల్ల దానికి సమానమైన కొత్త చట్టంలోని 7వ సెక్షన్ కూడా వర్తిం పజాలబడదని, డిక్రీ పొందిన వ్యక్తి వాదించగా , డిక్రీరుణగ్రస్తులు కొత్త చట్టములోని 7వ సెక్షన్ యొక్క ప్రయోజనం పొందేందుకు వారు అర్హ త కలిగియున్నారని వాదించినారు. డిక్రీ అమలు కోర్టు 13వ సెక్షన్ అమ్మకమునకు ఉన్న ఆస్తుల విలువను నిర్ధారించడానికి పూనుకున్నప్పుడు , డిక్రీ రుణగ్రహీతలు (ప్రస్తుత అప్పీలుదారులు) కొత్త చట్టంలోని ప్రయోజనములకు అర్హులైనార ని, **రామనందన్ ప్రసాద్ నారాయణ్ సింగ్ మరియు మరొక వర్సెస్ కులపతి శ్రీ మహంత్ గోస్వామి మధ్వానంద్ రామ్‌జీ** కేసులో ఫెడరల్ కోర్టు నిర్ధారించడమైనది.

7వ సెక్షన్ యొక్క సరైన భాష్యమును గురించి కక్షిదారుల మధ్య విభేదము లేదు. అప్పీలుదారులు 7వ సెక్షన్ లోని అంశముల యొక్క ప్రయోజనములకు అర్హత కలిగి ఉన్నారని అనడమూ , వారు 7వ సెక్షన్ యొక్క బాష్యమును గురించి చేస్తున్న వాదనలు సరైనవి అనడమూ , (రెండూ) పూర్తిగా భిన్నమైన విషయములు. వ్యాఖ్యానం గురించిన ఏ ప్రశ్నతోనూ ఫెడరల్ కోర్టు ఏ మాత్రమూ వ్యవహరించియుండలేదు. అప్పీలుదారులకు సహాయ మయ్యే విధముగా , సంభావితపూర్వ నిర్ధారిత సిద్ధాంతము ఎలా వస్తున్నదో చూడడము అస్సలు వీలుకాదు.

వారి తరపున లేవనెత్తబడిన రెండవ అంశము ఈ క్రింద చెప్పబడిన విధముగా ఉన్న బీహార్ రుణదాతల (లావాదేవీల నియంత్రణ) చట్టం VII 1939లోని 7వ సెక్షన్ యొక్క నిజమైన అర్థమును గురించి అయి ఉన్నది: –

“7. ఇందుకు విరుద్ధముగా ఏ చట్టములోనైనా లేక చట్టముఅమలు చేయగల్గిన ఏ ఒప్పందంలోనైనా ఏమి చెప్పబడియున్నప్పటికీ , ఈ చట్టం అమలులోనికి రాక ముందు లేదా వచ్చిన తర్వాత ఇచ్చిన రుణమును గురించి , ఈ చట్టము అమలులోనికి రాక ముందు లేక వచ్చిన తర్వాత ఋణదాత దాఖలు చేసిన ఏదైనా దావా లేక ఆ దావా నుండి ఉత్పన్నమైన ఏదైనా అప్పీలు లేక రివిజన్ ప్రొసీడింగ్‌లో, దావా దాఖలు చేయడానికి ముందు ఉన్న కాలమునకు సంబంధించిన వడ్డీకి గాను అంతకు ముందు కోర్టు ద్వారా కానీ లేక ఇతరముల ద్వారా కానీ వసూలు కాబడిన మొత్తము తో కలిపి , ఇవ్వబడిన రుణమున కంటే ఎక్కువ మొత్తమునకు, లేక రుణము దస్తావేజుఆధారితమైనదైతే ఆ దస్తావేజు లో పేర్కొన్న/ ద్వారా రుజువు అవుతున్న రుణమొత్తము కంటే , అధికమైన మొత్తమునకు ఏ కోర్టు కూడా డిక్రీ ఇవ్వజాలదు.”

ప్రస్తుత కేసులో ఆద్య రుణమైన రూ. 40,000/– లను ఎంతో కాలము ముందు (అంటే) తేదీ 11–1–1893న ఇవ్వడము జరిగినది. దావా దాఖలు చేయడానికి ముందు సమయానికి వచ్చు వడ్డీ గురించి డిక్రీ చేయడానికి , మొట్టమొదట అద్య రుణమును అసలుగా తీసుకొనవలననియు మరియు వడ్డీ రూపకముగా ఆ నాటి నుండి దావా తేదీ వరకు ఋణదాత వడ్డీగా అందుకున్న మొత్తములన్నింటినీ గణన చేసినట్లైతే, వడ్డీగా ఏమియు బాకీ ఉండదనియూ, అప్పీలుదారులు వాదించడమైనది. మరోవైపు, సెక్షన్ లోని తరువాతి(later) భాగమును పరిగణించినపుడు, తేదీ 06–10–1931 నాటి తనఖా దస్తావేజులో పేర్కొన్న మొత్తము, అంటే రూ. 42,000/–లను రుణము అసలుగా తీసుకొనవలసి ఉంటుందని , డిక్రీ

పొందిన వ్యక్తి వాదించడమైనది. ఏ విధమైన గణన విధానాన్ని అనుసరించినప్పటికీ, అది తనఖా రుణము గురించి డిక్రీ ఇవ్వడము కోసము కాక , 13 సెక్షన్ క్రింద అప్పీలుదారులకు వ్యతిరేకముగా ఉన్న ద్రవ్య డిక్రీ అమలులో విక్రయానికి తేబడిన ఆస్తుల విలువ మదింపు కోసము , అన్న విషయాన్ని జ్ఞప్తిలో ఉంచుకోవాలి.

**సురేంద్ర ప్రసాద్ నారాయణ్ సింగ్ వర్సెస్ శ్రీ గజధర్ ప్రసాద్ సాహు ట్రస్ట్ ఎస్టేట్ మరియు ఇతరులు([1940] FCR 39 )** కేసులో **గౌరవ ప్రధాన న్యాయమూర్తి సర్ మారిస్ గ్వైర్** ఎత్తి చూపినట్లుగా, "1937నాటి చట్టంలోని 7వ సెక్షన్ చాలా అస్పష్ట మైనది మరియు లోపభూయిష్టరచన అనడములో ఏ మాత్రము సందేహం లేదు. " చట్టం చేసిన వారి యొక్క అసలు ఉద్దేశాన్ని తెలుసుకోవడము కొంత కష్టతరమై ఉన్నది. కానీ ఈ సెక్షన్ గూర్చి పాట్నా హైకోర్టు సంగతముగా చేసిన అన్వయము ఈ కేసులో అప్పీలుదారులు చేస్తున్న వాదనలకు పూర్తిగా వ్యతిరేకముగా ఉన్నది.

తేదీ 11.10.1912న రూ. 1 ,391/-లకు వ్రాసి ఇవ్వబడిన తనఖా దస్తావేజు క్రింద రావాల్సిన మిగిలిన రూ.2,000/-ల కొరకు తేదీ 31.08.1922న వ్రాయబడిన తనఖా దస్తావేజును గురించిన అంశము, **సింఘేశ్వర సింగ్ మరియు ఇతరులు *వర్సెస్*మద్ని ప్రసాద్ సింగ్ మరియు ఇతరుల కేసులో , ([1940] FCR 39)** కేసులో స్పష్టముగా నిర్ణయమునకు వచ్చినది. తొలుతగా 1912లో వ్రాసిన దస్తావేజును కోర్టు పరిగణించాలని , మరియు వడ్డీ క్రింద ఎప్పటికప్పుడే రూ.1 , 512/-లను చెల్లించి ఉన్నందున, అసలు మొత్తమైన రూ.1 ,391/-లకు మించి , తమకు వ్యతిరేకముగా డిక్రీ ఇవ్వజాలరు , అన్న వాదనను డిక్రీరుణగ్రస్తులు లేవనెత్తడమైనది. గౌరవ న్యాయమూర్తులు ఈ వాదనను నిరాకరించినారు మరియు 1922వ సంవత్సరములోని దస్తావేజులో చెప్పబడిన మొత్తము , అంటే రూ.2,000/-లను, ఋణముగా తీసుకున్నారు మరియు ఆ దస్తావేజు వ్రాసి ఇచ్చిన తరువాత ఏ చెల్లింపు

చేసినట్లు రుజువుకానందున, వాదులు (Plaintiffs) రూ.2,000/-ల వడ్డీ మొత్తమునకు మించి డిక్రీకి అర్హులుకారని నిర్ధారించినారు. **లాల్ సింగ్ వర్సెస్ రాంనారాయణ్ రామ్ మరియు ఇతరులు ( AIR 1942 పాట్నా138,139)** కేసులో ఇదే అభిప్రాయానికి వచ్చినారు, మరియు 1924వ సంవత్సరములో తొలుత వ్రాసి ఇవ్వబడిన చేతినోటు క్రింద పేర్కొనబడిన రూ.1 ,000/-లకు కాక , దావాలోని చేతి - నోట్‌లో చెప్పబడిన మొత్తము అంటే రూ.2 ,909-8-0/- లను ఋణముగా భావించి , దాని ఆధారముగా వాదులకు ( plaintiffs) డిక్రీ ఇవ్వడము జరిగినది. ఇదే అభిప్రాయాన్ని **మధో ప్రసాద్ సింగ్ వెర్సెస్ ముకుల్ధారి సింగ్ మరియు ఇతరులు ( (1941) 193 IC661)** కేసులో వెలిబుచ్చడం జరిగినది. చట్టములోని 7 మరియు 8 సెక్షన్ల మధ్య ఉన్న ప్రత్యేకతలను ఎత్తి చూపుతూ , మరియు 7వ సెక్షన్ క్రింద తరువాతి దస్తావేజు ఉన్నప్పటికీ 8వ సెక్షన్ క్రింద మనము ఆద్య రుణము వద్దకు పోగల్గినా , దావా ఆధారపడిన దస్తావేజు అంటే మొదటి దస్తావేజు కాక , చివరి దస్తావేజునకు సంబంధించినదే రుణము అవుతుంది అని అంటూ... **డీవో నందన్ ప్రసాద్ వర్సెస్ రామ్ ప్రసాద్ (ILR 23 పాట్నా 618)** కేసులో ఫుల్ బెంచ్ ఇవ్వబడిన తీర్పు ఇ దే అభిప్రాయాన్ని పునరుద్ఘాటిస్తు న్నది, ఈ కేసులలో ప్రతి ఒక్క దానిలోనూ, 7వ సెక్షన్ యొక్క నిజమైన తాత్పర్యమును గూర్చి నిర్దిష్టముగా పరిశీలించడమైనది. చెల్లించకుండా మిగిలిన వడ్డీని అసలుతో కలిపి దానికి దస్తావేజును తీసుకోవడము ద్వారా చట్టములోని ప్రయోజనకరమైన అంశాలకు ధోకా ఇవ్వడానికి రుణదాతకు ఈ అన్వయము అవకాశం ఇస్తున్నది అనడములో, ఏ విధమైన సందేహము లేదు. **సురేంద్ర ప్రసాద్ నారాయణ్ సింగ్ వర్సెస్ శ్రీ గజధర్ ప్రసాద్ సాహు ట్రస్ట్ ఎస్టేట్ మరియు ఇతరులు([1940] FCR39)**లో 59వ పేజీలో ఈ క్లిష్ట పరిస్థితిని **గౌరవ ప్రధాన న్యాయమూర్తి గ్వయర్** గారు ఎత్తి చూ పడం జరిగినది. అస్పష్టమైన మరియు అసంతృప్తికరమైన పదజాలం వలన ఇవ్వబడిన ఈ అన్వయము , చట్ట రూపకర్తల ఉద్దేశానుగుణముగా ఉండనట్లైతే, జోక్యం చేసుకోవలసినది చట్టసభ మాత్రమే . కానీ ఆ విధముగా చేయకుండ ఉండడము

వలన చట్టము చేసిన తరువాతి సంవత్సరం నుండి ఇన్ని సంవత్సరములుగా, పాట్నా హైకోర్టు ఇచ్చిన అన్వయానికి నిరాక్షేపణసమ్మతిని (చట్టసభ) ఇచ్చినట్లైనది. సంబంధిత అంశములలో ఉపయోగించబడిన భాషలో ని ఆత్యధికమైన అస్పష్టతను మరియు చట్టసభ యొక్క నిష్క్రియాత్మకత ను దృష్టిలోనికి తీసుకున్నప్పుడు, మా అభిప్రాయం ప్రకారం , పాట్నా హైకోర్టు వెలిబుచ్చిన అభిప్రాయము చట్టసభ యొక్క ఉద్దేశమునకు అనుగుణముగానే ఉన్నదని భావించడము న్యాయసమ్మతమే అవుతుంది.

అప్పీళ్లు విఫల మైనవి మరియు వీటన్నిటిని కలిపి ఒక కూర్పునకు మాత్రమే ఖర్చులతో సహా , త్రోసిపుచ్చబడినవి.

**అప్పీళ్లు త్రోసిపుచ్చడమైనది.**

అప్పీలుదారులకు తరపున ఏజెంట్: తారాచంద్ బ్రిజ్ మోహన్‌లాల్.

ప్రతివాది తరపున ఏజెంట్: ఆర్పీ ప్రసాద్.